18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం | 29 అక్టోబర్ 2024 | పేజీలు 8

## సంక్షేమ అభివృద్ధికి సహకరిస్తా : మంత్రి అనగాని సత్యప్రసాద్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంతోపాటు జిల్లాలో ప్రజలకు సంక్షేమ అభివృద్ధిని అందించేందుకు పూర్తి సహకారం అందిస్తానని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఎన్డీఏ కూటమి సమావేశానికి విచ్చేసిన మంత్రిని నియోజకవర్గం కూటమి నాయకులు కిరణ్ రాయల్, పాటకం వెంకటేష్, మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని వారు మంత్రిని కోరారు. జిల్లా అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బు యాదవ్ ఉన్నారు.

### క్రాకర్స్ పై నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం

## కఠిన చర్యలు తీసుకుంటాం

- జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** గతంలో దీపావళి సందర్భంగా జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకొని టపాసుల విక్రేతలు జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం ముందస్తుగా పాటించవలసిన మార్గదర్శకాలను జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. దీపావళి పండుగ చాలా పవిత్రమైన పండుగ చెడుపై మంచి విజయం సాధించి, గెలుపుకు ప్రతీకగా భావిస్తారని, సంపదలు చేకూరుతాయనే నమ్మకంతో ఎంతో పవిత్రంగా పూజా కార్యక్రమాలు చేస్తారన్నారు. దీపావళి పండుగను ప్రజలు ఉత్సాహంగా జరుపుకోవడానికి సన్నద్ధం అవుతున్నారని, భద్రతా పరమైన అంశాలపై అన్ని ఏర్పాట్లు చేసామని ప్రజలు తగిన జాగ్రత్తలతో పండగ జరుపుకోవాలన్నారు. గ్రీన్ క్రాకర్స్ ముసుగులో నిషేధిత రసాయనాలతో తయారైన బాణాసంచా బాక్సులపై లేబుళ్లను మార్చి విక్రయించినా, అక్రమంగా నిల్వ ఉంచినా, ప్రభుత్వ అనుమతి లేకుండా విక్రయించినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు దీపావళి సందర్భంగా బాణసంచా కొనుగోలుదారులు, అమ్మకం దారులు,

-మిగతా 2లో

## అక్రమంగా గంజాయి సాగు..

- ఆరుగురు అరెస్టు
- వారి వద్దనుంచి ఎండు గంజా1.2 కేజీలు, 84 కేజీల సాగు గంజాయి స్వాధీనం
- గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం
- గంజాయిపై నిరంతరం నిఘా
- గంజాయి విక్రేతలపై పీడీ యాక్ట్ ప్రయోగం
- డిఎస్పీ పార్థసారథి



**కుప్పం, మేజర్‌న్యూస్ :** కుప్పం నియోజకవర్గంలో ఎక్కడైనా గంజాయి సేవించిన, విక్రయించిన, సాగు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని కుప్పం డిఎస్పీ పార్థసారథి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో అణు వణువు జల్లెడ పట్టడం జరుగుతోందని గంజాయికి సంబంధించిన కేసులో ఎవరు ఉన్న వదిలేపరిస్థితి లేదని అన్నారు. సోమవారం కొన్ని ప్రాంతాల్లో గంజాయి మూలాలు తెలుస్తున్నాయని పూర్తి సమాచారంతో కుప్పం రూరల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో రాళ్ళబుదుగురు, గుడుపల్లి ఎస్ఐలు నరేష్, శ్రీనివాసులు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా రామకుప్పం మండలం కుప్పిగానిపల్లికి చెందిన జయప్ప, గురుకులమడుగు గ్రామానికి చెందిన గోవిందస్వామి, కృష్ణన్, శాంతిపురం మండలం అబకలదొడ్డి గ్రామంకి చెందిన చంద్రప్ప, ఇంటివద్ద కొంతమంది గంజాయి సాగు చేస్తుండటంతో వారిని అదుపులోకి తీసుకున్నామని అన్నారు. అదేవిధంగా కుప్పం అర్బన్ పరిధిలో లో అర్బన్ సీఐ జీటీ నాయుడు ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించమని సామాగుట్టపల్ల చెందిన హనుమంతు, చిగాలపల్లి కిచెందిన రామచంద్రప్పని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కి తరలించామని డీఎస్పీ పార్థసారథి విలేకర్లు సమావేశంలో వివరించారు. యువత కూడా చాలా వరకు గంజాయి వ్యసనానికి బానిసలూ అవుతున్నారని పిల్లల్ని తల్లితండ్రులు ఒక కంట కనిపెడుతూ ఉండాలని అన్నారు.

కార్యక్రమంలో చిన్న స్వామి, పరమేష్, నటరాజ్, రత్నప్ప, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

- పార్టీ సభ్యత్వ నమోదు పెంచుదాం
- విజన్ ఉన్న నాయకుడు మన సీఎం చంద్రబాబు
- ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్



సభ్యత్వ నమోదులో ఎంపీ దగ్గుముళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్‌లు

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన కర్తవ్యంగా భావించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, పూతలపట్టు సాధన సభ్యులు మురళి మోహన్‌లు పేర్కొన్నారు. సోమవారం పూతలపట్టు నియోజకవర్గం పరిధిలోని తవణంపల్లి మండలం, తెల్లగుండ్లపల్లి పంచాయతీ, తెల్లగుండ్లపల్లె గ్రామంలో సోమవారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రం గత ప్రభుత్వ హయాంలో 30 ఏళ్లు అభివృద్ధిలో వెనక్కు అన్నారు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి సీఎంగా చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తే 2019లో అధికా రంలోకి వచ్చిన వైసీపీ రాక్షస పాలనలో రాష్ట్రం తిరిగి అభివృద్ధిలో 30 ఏళ్లు వెనుక మళ్లిందన్నారు. ఆ రాక్షస పాలనకు చమర గీతం పాడుతూ రాష్ట్ర ప్రజలు మళ్లీ సీఎంగా చంద్రబాబును ఎన్నుకున్నారని అభివృద్ధి కోసం చంద్రబాబు ఒకరికి సాధ్యమని భావించిన ప్రజలు ఆయన ముఖ్యమంత్రిగా చేశారని వారి ఆశయాల అనుగుణంగా దేశంలోనే ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి రాష్ట్ర ప్రజలకు కానుక ఇవ్వనున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రికి పార్టీ పరంగా అందరూ అండగా ఉన్నారని ఆయనకు మరింత అండ ఉండాలంటే పార్టీ సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని టీడీపీ కుటుంబాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజల కళ్ళల్లో ఆనందం కోసం ఓ విజన్‌తో సీఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని ఆయనకు అండగా ప్రజలు ఉండాలని కూడా అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం ముందు ఉందని అన్నారు.

-మిగతా 2లో

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో..

## అర్జీలను సత్వరమే పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

2లో..



## డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ విద్యార్థుల ప్రతిభ

8లో..



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో.. వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించండి



**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కారంకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ బి.పుల్లయ్య,చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు లతో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అర్జీల పరిష్కారం లో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్ధవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలకు అర్ధ వంతమైన సమాధానమిస్తూ పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌కు తొమ్మిది వినతులు

**నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో తొమ్మిది ఫిర్యాదులు వచ్చినట్లు నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ సమస్యలపై నగర ప్రజలు అర్జీలు సమర్పించారు. అర్జీల పరిష్కారంపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో కమిషనర్ చర్చించారు. ఫిర్యాదులు, వినతులకు సంబంధించి సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పరిష్కరించాలన్నారు. అనంతరం గత వారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతుల పరిష్కారంపై సమీక్షించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ -4, ప్రజారోగ్య విభాగం -3, టౌన్ ప్లానింగ్ -2, మెప్మా -1 చొప్పున మొత్తం 9 వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ. ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, వైసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భక్త కనకదాసు జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి

**-ప్రభుత్వానికి కురుబ, కురుమ,కురువ సంఘం విజ్ఞప్తి**



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి అపర భక్తుడు అలాగే కురుబల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలని తిరుపతి జిల్లా కురుబ,కురుమ,కురువ సంఘం అధ్యక్షుడు మంగిరి రెడ్డప్ప ముఖ్యమంత్రి చంద్రబాబు,రాష్ట్ర మంత్రి సవిత లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత వైసిపి ప్రభుత్వం ప్రతి ఏడాది నవంబర్ నెలలో శ్రీ కనకదాసు జయంతి ఉత్సవాలను ప్రతి జిల్లాలో అధికారికంగా ప్రభుత్వాలతో ఘనంగా నిర్వహించారు.అదేవిధంగా ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం కూడా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే తిరుపతి నగరంలో ఏదో ఒక కూడలిలో కనకదాస విగ్రహాన్ని ప్రతిష్టించాలని,కనకదాస భవనం కోసం ఐదు ఎకరాల పొలాన్ని తిరుపతి పరిసర ప్రాంతాల్లో కేటాయించాలని, కురుబ కార్పొరేషన్ చైర్మన్ గా తిరుపతి వాసుల్లో ఒక్కరికి కేటాయించాలని తెలిపారు.అదే కాకుండా గొర్రెలు మేకల ఫెడరేషన్ చైర్మన్గా కురబలకే కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన గొర్రెల కాపరులకు ప్రభుత్వ పెన్షన్ ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో లాగా గొర్రెల యూనిట్లు 90శాతం సబ్సిడీతో ప్రతి కురబ లకు కేటాయించాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలిలో కురుబ సామాజిక వర్గానికి స్థానం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంగం ప్రతినిధులు గుండ్లూరు శ్రీనివాసులు, మల్లి,నాగసుబ్బయ్య,రెడ్డి శేఖర్,రాచపల్లి రమేష్,టి. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. ధ్వంసమైన కారు




**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో కారుని ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో కారు ధ్వంసమైంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నై నుంచి నెల్లూరు వెళ్ళుతున్న క్రమంలో సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో డిపో నుంచి బస్ బస్టాండ్ కి వెళ్తున్న ఆర్టీసీ బస్సు బస్సు నెంబర్ ఎపి 26 జెడ్ 0026 చెన్నై నుంచి నెల్లూరు కుకారులో వెళ్తున్న క్రమంలో ఆకస్మాత్తుగా ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో కారు సైడ్ భాగము ధ్వంసమైంది .ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఏలాంటి ప్రాణ నష్టం జరగలేదు. బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. బాధి తుడి ఫిర్యాదు మేరకు ఆర్టీసీ డ్రైవర్ పై పోలీసులు కేసు నమోదు చేశారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం..

*(మొదటి పేజీ తరువాయి)*

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం పై పార్టీ శ్రేణులకు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. లక్ష రూపాయలు చెల్లించి పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని పొందిన ఆ ప్రాంత టీడీపీ సీనియర్ నేత ప్రవీణ్ను , తెల్ల గుండ్లపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ మాధవి మోహన్ నాయుడును ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు అభినందించారు.తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను టిడిపి అధిష్టానం గుర్తిస్తుందన్నారు. వారి సేవలను పరిగణలోకి తీసుకొని తగినవిధంగా న్యాయం చేస్తుందన్నారు. ఈ విషయంలో టిడిపి అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ముందు వరుసలో ఉన్నారని ఆయన చెప్పారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలో సభ్యత్వ నమోదు జోరుగా సాగుతుందని, గతం కంటే ఈసారి సభ్యత్వ నమోదును పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యత్వ నమోదుతోనే పార్టీ పటిష్టత సాధ్యమన్నారు. టిడిపి శ్రేణుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని టిడిపి నాయకులు, కార్యకర్తలంతా అందిపుచ్చుకొని, అధినేత కలలను సహకారం చేసే దిశగా తామంతా ఐక్యంగా పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో పూతలపట్టు నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలబెట్టడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. కేవలం వంద రూపాయలతో సభ్యత్వాన్ని నమోదు చేసుకున్న టీడీపీ కార్యకర్తలకు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందించనుందని ఆయన తెలియజేశారు.లక్ష రూపాయలు కట్టిన వారికి టీడీపీ నుంచి శాశ్వత సభ్యత్వం కల్పించిందనీ., పార్టీ సభ్యత్వం తీసుకున్నవారికి ప్రమాద బీమా రూ. 2లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారనీ తెలిపారు. చనిపోయిన కార్యకర్త అంత్యక్రియలకు రూ.10 వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఇంతగా ఆలోచించే తమ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, తవణంపల్లి మండలాధ్యక్షుడు దిలీప్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ నాయుడు, టిడిపి యాదవ సాధికార జిల్లా అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, ఎంపీటీసీ రాధాకృష్ణ, టిడిపి నాయకులు రవిచంద్ర, ప్రవీణ్, పరందామ తదితరులు పాల్గొన్నారు.

## క్రాకర్స్ పై నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం..

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలో స్థానికంగా మందు గుండు సామాగ్రి తయారుచేసే ప్రాంతాలు, దీపావళి మందుగుండు సామాగ్రి స్టోరేజ్ గోడౌన్లు మరియు అమ్మకాలు జరిగే ప్రదేశాల పైన ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా మందు గుండు సామాగ్రి తయారీ చేసిన, విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే గాని లేదా కంట్రోల్ రూమ్ 80999 99977 కు గానీ లేదా మీ దగ్గర లోని స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి. బాణాసంచా విక్రయించే దూకణదారులు ఈ క్రింది నియమనిబంధనలను తప్పని సరిగా పాటించాలి. ప్రభుత్వం నిర్దేశించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోని నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక నిరోధక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆ పరిసరాల్లో ఏమి చేయాలో... ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలి. చిన్న పిల్లలను బాణాసంచా దుకాణాల్లో విక్రయాలకు ఉంచుకోరాదన్నారు. లైసెన్స్‌లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాణ సంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచినా విక్రయాలు జరిపినా తయారుచేసినా వాటిని వినియోగించినా అటువంటి వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో అక్రమంగా టపాసుల తయారీ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు. బాణసంచా వంటి పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదు. బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత ప్రమాణాల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకొని విక్రయించుకోవాలి. టపాసుల షాపుల వద్ద నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలి. ప్రభుత్వం వారు జారీ చేసిన నిబంధనలు ఉల్లంఘన జరిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లాలో ఎక్కడైనా టపాసులు అక్రమంగా విక్రయిస్తున్నా, నిల్వ ఉంచినా 112 లేదా కంట్రోల్ రూమ్ 80999 99977 కు గాని సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు,

## అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ద్వారా నూతన ఆవిష్కరణల వైపు అడుగులు

**శాంతిపురం, మేజర్ న్యూస్:** రీజినల్ లెవెల్ అటల్ టింకరింగ్ ల్యాబ్స్ హబ్ , స్పోక్ ఇన్చార్జి టీచర్స్ కు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయ, కూతేగాని పల్లి గ్రామం, శాంతిపురం మండలం అటల్ టింకరింగ్ ల్యాబ్లో ప్రారంభమైనది. ఈ కార్యక్రమంలో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, నెల్లూరు, కడప ,అనంతపురం, సత్యసాయి ,నంద్యాల, ప్రకాశం, కర్నూలు జిల్లాల నుండి 50 మంది ల్యాబ్ ఇంచార్జ్ టీచర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారిని బి వరలక్ష్మి , సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ ఆఫీసర్ పి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజశేఖర్ , బి ఆర్ డి హాస్పిటల్స్ చైర్మన్ మరియు టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సురేష్ బాబు శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయ చైర్మన్, కరస్పాండెంట్ గోపాల్జి అగర్వాల్ , శాంతిపురం ఎంఈఓ లు చంద్రశేఖర్ వెంకటయ్య , ఎస్ ఎస్ పి వై వి ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్ , చిత్తూరు జిల్లా సైన్స్ ఆఫీసర్ ఆర్ వి రమణ అటల్ టింకరింగ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ మెంబర్ షాహీన పర్వీన, చిత్తూరు జిల్లా అబ్బాస్ట్ డిస్టిక్ కో ఆర్డినేటర్ భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్వ శిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరమణారెడ్డి అటల్ టింకరింగ్ ల్యాబ్లను ఉపయోగించుకొని విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలను పెంపొందింపజేస్తూ, నూతన ఆవిష్కరణలను రూపొందించా లని అన్నారు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సాంకేతిక పరికరాలను ఉపయోగించుకొని విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందింప చేయాలని అన్నారు. చిత్తూరు జిల్లా డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ ఆర్ వి రమణ మాట్లాడుతూ మనకు అందుబాటులో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్, జనరల్ ల్యాబ్స్, పాల్ ల్యాబ్స్, స్టెమ్ ల్యాబ్స్, నిశ్చల్ ల్యాబ్స్ లను ఉపయోగించుకొని విద్యార్థులకు వీలైనంతవరకు ఆక్టివిటీ బేస్డ్ పద్ధతిలో సమర్థవంతంగా బోధన నిర్వహించాలని తద్వారా స్టేట్ టాస్క్ ఫోర్స్ మెంబర్ షాహీన పర్వీన్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో 2022 నుండి రాష్ట్ర అధికారులు అటల్ టింకరింగ్ ల్యాబ్స్ బలోపేతానికి తీసుకున్న చర్యలు, ప్రతి జిల్లా హబ్, స్పోక్ ఏటి ఎల్ ఎస్ ఏర్పాటు చేయడం వాటి శిక్షణ తరగతులు మన విద్యార్థులను భావి శాస్త్రవేత్తలను తయారు చేయడానికి చాలా ఉపయోగపడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుప్పం కాన్స్టిట్యూఎన్సీ టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్లో అభివృద్ధి చెందుతున్న ఐటీ హబ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రోన్ హబ్ విజన్ గూర్చి , విజయవాడ లో జరిగిన డ్రోన్ హబ్ విన్యాసం గూర్చి ఆసక్తికరంగా ప్రసంగించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు గుడిపల్లి మండలంలోని అగస్త్య ఫౌండేషన్ కు తప్పనిసరిగా సందర్శించి సాంకేతిక జ్ఞానాన్ని అభివృద్ధి పరచుకోవాలని ఆకాంక్షించారు. శ్రీ పరమహంస యోగానంద విద్యాలయ చైర్మన్ మరియు కోఆర్డినేటర్ గోపాల్ జి అగర్వాల్ , ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ శాస్త్ర సాంకేతిక నేటి సమాజానికి ఎంత అవసరమో వివరించారు. మొదటిరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెజిన్ ఆర్ట్ మరియు దియా ప్రాజెక్ట్ పై శిక్షణను ఇచ్చారు.





## మంత్రి సత్య కుమార్‌ను కలిసిన బీజేపీ నేతలు



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: విజయవాడ ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సంఘటన్ పర్వ్ 2024 రాష్ట్ర స్థాయి కార్యశాల బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యశాలలో బిజెపి రాష్ట్ర మంత్రులు. బిజెపి శాసనసభ్యులు. పార్లమెంటు సభ్యులు. రాష్ట్ర నాయకులు తో సమావేశానంతరం రాష్ట్ర మంత్రి సత్య కుమార్ తో రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్. జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, శాసన సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరితో డాక్టర్ చంద్రప్ప మర్యాదాపూర్వకంగా కలవడం జరిగింది.

## క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం



కుప్పం, మేజర్ న్యూస్: కుప్పం ఎన్టీఆర్ కాలనీ వినాయక స్ట్రీట్‌లో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన వేలంమల్ అనే ఆమెకి బ్రెస్ట్ క్యాన్సర్ రావడంతో గత నాలుగు నెలల నుంచి చాలా ఇబంది పడుతున్నారని సోషల్ మీడియా ద్వారా తెలుసుకుని సోమవారం ఉదయం రాజ్యాధికారం బ్లడ్ డోనర్స్ నవీన్ అతని బృందంతో వేలంమాల్ ఇంటికి చేరుకొని కుప్పం మాజి మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్యేంద్ర శేఖర్, కుప్పం టీడీపీ నాయకులు కన్నన్, కుప్పం యువ నాయకులు అప్పు ఆధ్వర్యంలో రాజ్యాధికారం బ్లడ్ డోనర్స్ తరపున ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున సీఎం రిలీఫ్ ఫండ్ ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో పూజలు



కార్వేటినగరం, మేజర్‌న్యూస్: కార్వేటినగరం మేజర్ పంచాయతీ గుండు గురుస్వామి వీధిలో వెలసిన అన్నపూర్ణ సమేత అత్తి కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికారులను కలిసిన బీజేపీ నేతలు



పెళ్లకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న మండల స్థాయి అధికారులను తిరుపతి జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ఏద్దల నరేంద్ర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ద్వారకానాద్ రెడ్డి ని,ఎంపిడిఒ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రమీల రాణిని, స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎఎస్సై రాఘవయ్య ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గోగుతోట్టి మురళి, మండల ప్రధాన కార్యదర్శి కలిచేటి నరసింహులు, మండల మోర్చ నాయకులు సురేష్ బాబు, సతీష్, గణేష్, వెంకయ్య, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రెవెన్యూ మంత్రిని సన్మానించిన ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు



కార్వేటినగరం, మేజర్ న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ మండల శాఖ అధ్యక్షులు షబ్బీర్ రేణిగుంట విమా నాశ్రయంలో జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి సత్య కుమార్‌ను సోమ వారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా కలెక్టర్ కలిసిన జనసేన పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి



కార్వేటినగరం, మేజర్‌న్యూస్: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి యుగంధర్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కలిసి కలెక్టరేట్లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆరు మండలాల్లోని 6 గ్రామాలను. మొదటి విడతలో ఆదర్శ గ్రామాలుగా తయారు చేయబోతున్నట్లు వివరణ. ఈ 6 గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి సాధించబోతున్నట్లు అభివర్ణన. గ్రామాల సందర్శనకు ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని తీసుకురానున్నట్లు. గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి జిల్లా కలెక్టర్ సహాయ సహకారాలు కోరినట్లు ఆయన తెలిపారు.

# దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

### - జాయింట్ కలెక్టర్‌కు అఖిలపక్ష విద్యుత్ విద్యార్థి సంఘాల ఫిర్యాదు



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని తారకరామా స్టేడియంలో ఈనెల 26వ తేదీన జరిగిన కార్తీక్ లైవ్ మ్యూజిక్ షోకు వెళ్లిన ఇద్దరు విద్యార్థులపై దాడి చేసిన పోలీసులను వెంటనే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని అఖిలపక్ష విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థులపై దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్‌కు వినతి అందజేశారు. విద్యార్థి సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడుతూ బాధ్యత గల విద్యార్థుల మీద నలుగురు పోలీసులు మృగాలు విధంగా దాడి చేయడం నీచమైన చర్యని, పోలీస్ స్టేషన్ ఆవరణంలోనే లాఠీలతో బాదడం సీసీ కెమెరాలో కూడా రికార్డు అయ్యిందని, ముఖ్యంగా రవి నాయక్ కానిస్టేబుల్ బూతులు తిడుతూ విద్యార్థి సంఘాలను దూషిస్తూ మాట్లాడటం బాధాకరమన్నారు. వెంటనే ఆయనను విధుల నుచి తొలగిస్తూ.... నిరుద్యోగిగా వున్నప్పుడు యూనివర్సిటీలో గెస్టుగా ఉండి, విద్యార్థులకు పెట్టే భోజనాన్ని ఉచితంగా తిని ఇప్పుడు యూనివర్సిటీ విద్యార్థులపై ఏమాత్రం కృతజ్ఞత లేకుండా ప్రవర్తించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఇలాంటి పోలీసులపై చర్యలు తీసుకుని సంవత్సరం పాటు విధుల నుంచి తొలగించి, మరోసారి ఇటువంటి చట్టరహిత పనులు చేయకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. దాడికి పాల్పడిన పోలీసులను విధుల నుంచి తొలగించకపోతే భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి కూడా వెనకాడబోమని, దీనిపై మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు అక్బర్, అశోక్, వినోద్, తేజ,నరేంద్ర, వీరేష్ ఏఐఎస్ఎఫ్ నాయకులు వినయ్, హరికృష్ణ పీడీఎస్ఓ నాయకురాలు ఆశ బీసీ విద్యార్థి సంగం నాయకులు తిరుమలలేష్ న్యాయవిద్యార్థి సంగం నాయకులు సుందర్ పాల్గొన్నారు.

# కాళహస్తి నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా ఆపండి

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం కొందరికి చుట్టంగా మారిందని, రాత్రిళ్ళు ఇసుక తవ్వకాలకు చెక్ పెడితే అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ఇసుక అక్రమ రవాణాకు వ్యతిరేకంగా సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ నాయకులు సోమవారం నిరసన తెలిపారు. ఇసుక విధానంపై ప్రభుత్వ శాఖల పర్యవేక్షణ కొరవడటంతో సరిహద్దులు దాటుతోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ఆరోపించారు. స్థానిక అవసరాల పేరుతో కొందరు రాత్రిళ్ళు కూడా ఇసుక తవ్వకాలు చేస్తున్నారనీ, తద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. ఈ క్రమంలోనే దొమ్మరపాలెం వద్ద అతివేగంగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టి చియ్యవరంకు చెందిన తండ్రీ, కొడుకులు మృతి చెందినట్లు గుర్తు చేశారు. మృతుల కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం, రెండెకరాల సాగుభూమినివ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక రవాణా, తవ్వకాలు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల్లోపే జరిగేలా స్థానిక ఎమ్మెల్యే అధికారులకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, తహశీల్దార్ అనుమతి ఉంటేనే ఇసుక రవాణాకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని కోరారు. స్థానిక అవసరాల పేరుతో తీసుకెళుతున్న ఇసుక నిజమైన లబ్ధిదారులకే చేరుతుందా..? లేదో..? అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఏఐటీయూసీ నాయకుడు వైఎస్ మణి, ఐఎఫ్టీయూ నాయకుడు జాకీర్, సీఐటీయూ నాయకులు గంధం మణి, కుమార్, రంగయ్య, వెంకటేష్, అన్వర్ బాషా, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గ్రానైట్ ఫ్యాక్టరీలో విద్యుదాఘాతంతో ఒకరి మృతి

### - మరొకరికి తీవ్ర గాయాలు





పెనుమూరు, మేజర్‌న్యూస్: విద్యుత్ షాక్‌తో ఒకరి మృతిచెందగా మరొకరు గాయపడిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు కథనం వివరాలు ఉన్నాయి. పెనుమూరు మండలం కల్వకుంట పంచాయతీ పరిధిలోని హరి గ్రానైట్ ఫ్యాక్టరీ వద్ద వైరింగ్ ఎలక్ట్రీషియన్ పనికి వచ్చిన ఓ యువకుడు ఆ గ్రానైట్ ఫ్యాక్టరీలో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ యువకుడు బంగారు పాల్యం మండలం కీరమంద గ్రామానికి చెందిన మహబూబ్ భాషా, హసీనాల కుమారుడు అజ్మల్ 20 తన స్నేహితులైన సాయి, భాను ప్రసాద్ తో కలిసి పెనుమూరు మండలం కలవగుంట పంచాయితీ పరిధి మూలోని హరి గ్రానైట్ ఫ్యాక్టరీలో వైరింగ్ ఎలక్ట్రిషన్ పనులకు ఫ్యాక్టరీ వద్దకు రావడం జరిగింది. పనులు చేస్తూ ఉండగా ఇనుప నిచ్చెన పై ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న హెవీ విద్యుత్ లైన్ గమనించకుండా పక్క కు తరలించారు ఆ సమయంలో విద్యుత్ లైన్ తగిలి అజ్మల్ సాయి కి విద్యుత్ షాక్ గురయ్యారు ఈ ప్రమాదంలో అజ్మల్ అక్కడికక్కడే మృతి చెందగా, సాయి19 తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు హుటాహుటిన అజ్మల్ ,సాయిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పెనుమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# అనుమతులేని ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోండి

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని పలు జూనియర్ కళాశాలకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అనుమతులు గుర్తింపు తో ప్రచారం చేస్తూ షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజా పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ కు ఎం ఆర్ పల్లి సర్కిల్లో, రాయల్ ఎన్ఫీల్డ్ షోరూమ్ పై ఉన్న నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కళాశాలకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అనుమతులు లేకపోయినా తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకొని ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



CHANGE OF NAME
I, Penugonda Divya, (Old Name) R/O,18-4-119/B Railway Colony Area, Revenue Ward No:18, Tirupati DT AP. Have Changed My Name and Sur Name As GARRE SREEDIVYA (New Name), W/O G V S RAVI KUMAR.



## మంత్రి అనగాని సత్య ప్రసాద్‌కు స్వాగతం పలికిన
# జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న జిల్లా ఇంచార్జి మంత్రి, ఆం.ప్ర రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్ కి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఎస్పి సుబ్బ రాయుడు, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి నారపు రెడ్డి మౌర్య, ఎమ్మెల్యే శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఆర్డీఓ లు శ్రీకాళహస్తి, తిరుపతి భాను ప్రకాష్ రెడ్డి, రాంమోహన్, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఇంఛార్జి తాసిల్దార్ రేణిగుంట శ్యామ్ ప్రసాద్ తదితరులు మంత్రికి సాదర స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. విమానాశ్రయం వెలుపల కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హర్షధ్వానాలతో మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఫార్చ్యూన్ రిడ్జ్ హెూటల్ కు బయల్దేరి వెళ్ళారు. మధ్యాహ్నం ఎన్డిఎ కూటమి నాయకులతో సమావేశం కానున్నారు. రేపు ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని జిల్లా కలెక్టరెట్ నందు జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

# వరసిద్ధుని కృపతో ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్నా..
# శ్రామికుడులా పనిచేస్తున్నా

## - ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు బ్యూరో, మేజర్ న్యూస్:** కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సేవలో తరించారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. వినాయక స్వామి వారి కృపతో చిత్తూరు పార్లమెంటు ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని గణనాధుని ప్రార్థించినట్లు ఆయన చెప్పారు. కాణిపాకం ఆలయానికి చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్ రాజన్, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చిత్తూరు పార్లమెంటు జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సునీల్ చౌదరి, మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు,టిడిపి నాయకులు రాజశేఖర్ నాయుడు, శ్రీధర్ యాదవ్, జీవన్ రెడ్డి అఖిల్, సౌందర్య రాజు, తదితరులకు., శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ మాజీ పాలకమండలి అధ్యక్షుడు మణి నాయుడు, ఆలయ ఏఈవో రవీంద్ర బాబు, సూపరింటెండెంట్ వాసు ఆలయ ప్రాంగణంలో ఘన స్వాగతం పలికారు. శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకొన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఆలయంలో దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు ఆలయ అధికారులు. అలాగే గణనాధుని చిత్ర పటాన్ని అందించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వాదం చేశారు. ఆలయం వెలుపలికి వచ్చిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధే తన లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. తన పార్లమెంటును పేదలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే తన సంకల్పమన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడి ప్రోత్సాహంతో, సంస్కరణలను తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. తన కష్టానికి ఫలితం త్వరలో సాకారం కాబోతుందని ఆయన తెలియజేశారు. చిత్తూరు పార్లమెంటులో టిడిపి సభ్యత్వ నమోదు శరవేగంగా జరుగుతోందని తెలిపారు. టిడిపి అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా తాను ఎమ్మెల్యేల సమన్వయంతో లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేస్తున్నామని దగ్గుమళ్ళ ప్రసాదరావు చెప్పారు.





# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

## - జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు



**చిత్తూరుక్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమం లో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశించారు. సోమవారం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా జిల్లా ఎస్పీని చిత్తూరు డి.ఎస్పీ టి.సాయినాథ్‌ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం జరిగేల సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

## మంత్రి సత్యప్రసాద్‌ను కలిసిన ఎమ్మెల్యే విజయశ్రీ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే డా: నెలవల విజయశ్రీ' రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను తిరుపతిలోని హెూటల్ రిడ్జి నందు మొదటి సారి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను గూర్చి ఇన్ చార్జీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరినట్లు సమాచారం.





## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 70 ఫిర్యాదులు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి జిల్లా అదనపు ఎస్పీలు 70 ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు పంపించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చును. ఆ ఫిర్యాదులను లిప్రజా సమస్య పరిష్కార వేదికలి ఫిర్యాదులుగానే పరిగణిస్తామని అదనపు ఎస్పీ శాంతిభద్రతలు రవి ,మనోహర చారి జిల్లా ప్రజలకు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 40 వినతులు -కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కు 40 వినతులను వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ప్రజల నుండి వచ్చిన వినతులు ఆయా



విభాగాల అధికారులు వెంటనే పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ పల్లి, తహసీల్దార్ కార్యాలయం సమీపంలో సిసి రోడ్లు, మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ ఆరని సంధ్య కోరారు. వీధి కుక్కలు దాడి చేస్తున్నాయని నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని, టి.ది.ఆర్. బాండ్లు ఇప్పించాలని, కారుణ్య నియామకాలో ఉద్యోగం ఇప్పించాలని, సి.టి.ఓ లేఅవుట్ నందు జింకలు, తదితరులు వస్తున్నాయని నియంత్రించాలని, బి.ఎల్. ఓ తనకు ఎపిక్ కార్డు ఇవ్వకపోవడంతో పి.ఎఫ్. మంజూరుకు అంతరాయం కలుగుతోంది పరిష్కరించాలని కమిషనర్ ను కోరారు. అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన కమిషనర్ ఆయా విభాగాల అధికారులకు అర్జీలను కేటాయించారు. అన్ని అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్స్ సేతు మాధవ్, రవి, డి.సి.పి. మహాపతి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి . ఈ.లు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



## మంత్రి సత్య ప్రసాద్‌కు స్వాగతం పలికిన బొజ్జల సుధీర్ రెడ్డి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ రేణిగుంట అంత ర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. సోమవారం విమానాశ్రయానికి చేరుకున్న మంత్రికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్వాగతం పలికారు. వీరితో పాటు ఉమ్మడి జిల్లా నాయకులు కార్యకర్తలు విమానాశ్రయం చేరుకొని పుష్పుచాలతో ఘన స్వాగతం పలికారు. వీరిలో జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఎస్పీ సుబ్బ రాయుడు, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, రేణిగుంట తాసిల్దార్ రేణిగుంట శ్యామ్ ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి రోడ్డు మార్గాన తిరుపతిలోని ఫార్చ్యూన్ రిడ్జ్ హెూటల్ కు బయల్దేరి వెళ్ళారు.

# సభ్యత నమోదుతో కార్యకర్తలకు భరోసా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాద భీమా వర్తింపజేసి భరోసా కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని టిడిపి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, కేంద్ర మాజీ మంత్రి పనభాగలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ స్పష్టం చేశారు. నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో సోమవారం సింగాలగుంటలని రాములవారి ఆలయం వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద



రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు ఇదివరకు రెండు లక్షలు ప్రమాద బీమా ఉందని, దానిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు లక్షలు వరకు పెంచడం జరిగిందన్నారు. అలాగే లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వ నమోదు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి కార్యకర్త టెక్నాలజీని వినియోగించుకొని తాము ఉన్నచోట మొబైల్ ద్వారా సభ్యత నమోదు పొందచ్చు అన్నారు. అనంతరం టిడిపి సభ్యత్వం చేసుకున్న కార్యకర్తలకు సభ్యత నమోదు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్స్ ఇంచార్జి పుష్పావత్తి, సూరా సుధాకర్ రెడ్డి, దంపురి భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ, శ్రీధర్ వర్మ, పసుపులేటి శ్రీనివాసులు, ఇనుకొండ సుబ్రహ్మణ్యం, రుద్రకోటి సదాశివం, మహబూబ్ బాషా, ఆముదాల తులసి, నగర మహిళా అధ్యక్షులు బ్యాంకు శాంతమ్మ, 38 వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేవతి, సంతోష్, యూనిట్ ఇంచార్జీ కరణం సందీప్, శ్రీనివాసులు, హేమలత, విశ్వనాథం, కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వం నమోదులో ఆర్టీసీ వైస్ చైర్మన్

శాంతిపురం, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు శాంతిపురం లోని టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం. నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుప్పం నియోజకవర్గంలో ఎప్పుడు లేనివిధంగా టిడిపి సభ్యత్వం నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు సూచించారు. రూ. లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించినట్లు తెలిపారు. రూ. నూరు రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ. రెండు లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను రూ. 5 లక్షలకు పెంచినట్లు వివరించారు. సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ. 10 వేలు అందించస్తారు అని అన్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుంది. ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్మాత్మకంగా తీసుకొని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాల అన్నారు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం కోరారు. 1 లక్ష కట్టి శాశ్వత సభ్యత్వం చేసుకున్న ఎక్స్ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ సురేష్ బాబు శాంతిపురం మండల అధ్యక్షుడు విశ్వనాథ్ ,ఐటీడీపి, తెలుగుయువత, టి ఎన్ ఎస్ ఎఫ్, క్లస్టర్, ఇన్చార్జీలు విజయరామరెడ్డి ఉదయ్ కుమార్ ఆర్ఎస్ మనీ పివి నాగరాజు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనసూయ యూనిట్, బూత్ ఇన్చార్జీలు పార్టీ శాంతిపురం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## దీపావళి ప్రజల్లో మరింత వెలుగులు నింపాలి : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** చెడుపై సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పండుగ జరుపుకుంటారని, ఈ దీపావళి ప్రజల్లో మరింత వెలుగులు నింపాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆకాంక్షించారు. ప్రజలు కుల, మత, వర్గ బేధాలు విడిచి దీపావళి పండుగను జరుపుకోవాలని కోరారు. ఎమ్మెల్యే నివాసం వద్ద 40,41వ డివిజన్లలో మున్సిపల్ పారిశుధ్య



కార్మికులకు జనసేన నాయకుడు హరిశంకర్ ఏర్పాటు చేసిన టపాకాయల ను సోమవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణి అందచేశారు. ప్రతికూల శక్తులను ఈ దీపావళి తొలగించి ప్రజలకు నూతన వెలుగులు తీసుకురావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. నరకచతుర్దశి తరువాత జరిగే ఈ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ లో భాగంగా టపాకాయలను కాల్చడాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణ రెడ్డి, సుబ్బారావు, రమణ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పోటీలలో విజయం పాఠశాలకు మొదటి స్థానం

### - విజయం విద్యా సంస్థల అధినేత డా. ఎం. తేజోమూర్తి

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** జన విజ్ఞాన వేదిక సోమవారం పలమనేరు నగరం లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పోటీలలో విజయం సిబిఎస్ఇ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం సాధించారని విజయం విద్యా సంస్థల అధినేత డా. ఎం. తేజోమూర్తి తెలిపారు. విద్యార్థులలో శాస్త్రీయ




దృక్పథం ఆవిష్కరణలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ ప్రతిష్టాత్మక పోటీలో మా బృందం అద్భుతమైన ప్రదర్శన కనబరిచిందని, వారు ఇప్పుడు రాష్ట్ర స్థాయి పోటీకి చేరుకున్నారన్నారు. పోటీలలో విజేతలుగా ఎం పరిణిత – 9 వ తరగతి క్లాస్, ఖాదరిన్ 9వ తరగతి సుహానా ఖాన్,10వ తరగతి, భార్గవ్ – 8 వ తరగతి విద్యార్థులు ఉన్నారు. ఈ ప్రతిభావంతులైన విద్యార్థులు అసాధారణమైన జ్ఞానం, విమర్శనాత్మక ఆలోచన జట్టుకృషిని ప్రదర్శించారన్నారు ,చెకుముకి సైన్స్ కాంపిటీషన్లో మా విద్యార్థులు సాధించిన విజయం విద్యలో శ్రేష్ఠత కోసం విజయం సిబిఎస్ఇ స్కూల్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది భవిష్యత్తును తీర్చిదిద్దే యువ శాస్త్రవేత్తల పోషణపై మా దృష్టిని ప్రతిబింబిస్తుంది. మా బృందాన్ని అభినందిస్తున్నామన్నారు. రానున్న రాష్ట్ర స్థాయి పోటీలో విజయం విద్యార్థులు విజయం సాధించాలని కోరుకుంటున్నామన్నారు.ఈ ఘనత విజయం సిబిఎస్ఇ స్కూల్ కు గుర్తింపు తీసుకురావడమే కాకుండా మా మొత్తం విద్యార్థి సంఘాన్ని శ్రేష్ఠత కోసం కృషి చేసేందుకు స్ఫూర్తిని ఇస్తుందన్నారు.

## గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు

### - నాయుడుపేట టౌన్ సీఐ బాబి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** అనుమతి లేకుండా గ్రామాల్లో మద్యం విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నాయుడుపేట టౌన్ సీఐ బాబి అన్నారు.సోమవారం నాయుడుపేట మండల పరిధిలోని పండ్లూరు గ్రామంలో పలు దుకాణాలను సోమవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. అనంతరం దుకాణదారులకు మద్యం విక్రయించకూడదని విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎక్కడైనా అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందిస్తే తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎక్కడైనా అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందిస్తే తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా ఎక్కడా బెల్టు షాపులు నిర్వహించరాదన్నారు.ఎక్కడైనా అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందిస్తే తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా ఎక్కడా బెల్టు షాపులు నిర్వహించరాదన్నారు. ఎక్కడైనా అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందిస్తే తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా ఎక్కడా బెల్టు షాపులు నిర్వహించరాదన్నారు. ఎవరైనా ఇళ్లలో మద్యం అమ్మితే చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, వాహనదారులు తప్పనిసరిగా వాహనపత్రాలను కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, వాహనదారులు తప్పనిసరిగా వాహనపత్రాలను కలిగి ఉండాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయించే దుకాణాదారులు నిబంధనలు పాటించాలి... ఆర్‌డిఓ

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** దీపావళి పండుగ చాలా పవిత్రమైన పండుగ ఈ దీపావళి పండుగను కులాలకు మతాలకు ‘ సంబందం లేకుండా పిల్లలు. పెద్దలు ‘అందరు సంతోషంగా జరుపుకోనే పండుగ ఇది ఈ పండుగలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు



జరగకుండా చర్యలు చేపడుతున్నట్టు సూళ్లూరుపేట ఆర్.డి.ఓ కిరణ్మయి “తెలిపారు. ‘ఈ సందర్భంగా సోమవారం సూళ్లూరుపేట డివిజన్ స్థాయి లోని పోలీస్’ రెవెన్యూ’ ఫైర్ ‘ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాణాసంచా విక్రయించే దుకాణాదారులు ‘నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు. ప్రభుత్వం నిర్వేశించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల ప్రకారం ప్రత్యేక షడ్డులు ‘ ఏర్పాటు చేసుకోమన్నారు. ముఖ్యంగా నీరు ‘ఇసుక ‘ అగ్నిమాపక సామాగ్రిని తప్పనసరి అన్నారు. లైసెన్సులు’ ఉన్న వారు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. నియమ ‘ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా లేక ఏదైన ప్రమాదం జరిగినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ సదేశంలో సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్ పెక్టర్ ‘మురళి క్రిష్ణ ‘ తహసిల్దార్ నరసింహులు. ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతో వ్యవసాయం



**యాదమరి, మేజర్‌న్యూస్:** మండల పరిధి లోని సుచి సింధియా ఫీల్డ్ ఆఫీస్ జోడి చింతల ట్రైనింగ్ సెంటర్ నందు సేంద్రియ ఎరువులతో వ్యవసాయం ఉత్పత్తి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి పద్మజ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడును సాధించుటకు సేంద్రియ ఎరువులు వాడాలని రసాయనిక మందులు బదులు బయో ఫెర్టిలైజర్‌ఉపయోగించాలని మట్టి పరీక్ష చేసి ఏ కాలానికి ఏమి పంట వేయాలని రైతు వ్యవసాయదారులకు క్లుప్తంగా తెలియజేశారు అదేవిధంగా విద్యన వన శాఖ సిబ్బంది అనిత పూజ వీరు సబ్సిడీ పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పాల్ విజయ కుమార్ గ్లోరీ విజయ కుమార్ సిబ్బందులు జాకబ్ జాన్సన్ వరదరాజులు మనీ డి చిన్నయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బండారుపల్లి గ్రామంలో పిచ్చి మొక్కలు తొలగింపు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలం బండారుపల్లి గ్రామంలో యువకులు కోరిక మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో జెసీబీ ఏర్పాటు చేసి ముల్లపొదలు తొలగిస్తూ నూతనంగా గ్రౌండ్ లెవెల్ చేసే కార్యక్రమాన్ని పూజ చేసి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి ప్రారంభించారు. గ్రామస్థాయి నాయకులు ఆర్ శివ శంకర్ రెడ్డి. ఎం సుబ్రహ్మణ్యం యాదవ్. ఆర్ రామిరెడ్డి. శంకర్ రెడ్డి. ధనుంజయులు. వెంకటేష్. ఎం బత్తిరెడ్డి, చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఈనెల 29వ తేదీ మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని చైర్మన్ అలీమ్ బాషా తెలిపారు. ఉదయం 11గంటలకు పురపాలక సంఘం కార్యాలయంలో జరుగు సమావేశానికి కౌన్సిలర్లు, ఎక్స్ కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు హాజరు కావాలని కోరారు.

## సభ్యత్వ నమోదులో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ 768 రఫీ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆదేశాలకు మేరకు నాయుడుపేట మున్సిపల్ పరిధిలో 22వార్డు పోగ్గొట్టం ఏరియా నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న సూళ్లూరుపేట నియోజకవర్గం అబ్జర్వర్ కొండల్ రావు మరియు నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ నాయకులు నాన్న బాల సుబ్బారావు, వెంకటేశ్వర్లు, పోలయ్య, సుజాతమ్మ తదితరులు పాల్గొని అక్కడ ఉన్నవారందరికీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు.

## డ్రగ్స్ వినియోగం వల్ల జీవితాలు గుల్ల



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** డ్రగ్స్ వినియోగం వలన జీవితాలు గుల్ల అవుతాయని వెదురుకుప్పం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద అన్నారు. సోమవారం డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ వ్యసనం కారణంగా శారీరక, మానసిక, ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని ఆమె తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవనశైలిని గడపాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గంగమ్మ హుండీ ఆదాయం రూ.31.80 లక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయం హుండీ లెక్కింపు ద్వారా రూ.31,80,138 లర ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ఎ.జయకుమార్ తెలిపారు. సోమవారం శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో దేవదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ పి.ఫణిరాజశయన పర్యవేక్షణలో చేపట్టిన అమ్మవారి హుండీ లెక్కింపులో సప్తగిరి గ్రామీణ బ్యాంకు, ఈస్ట్ పోలీసులు, స్వచ్ఛంద సేవకులు, భక్తులు పాల్గొని హుండీ ద్వారా భక్తులు సమర్పించిన కానుకలను లెక్కింపు చేపట్టారు. హుండీ ద్వారా 108 రోజులకు గాను నగదుతో పాటు 114గ్రాములు, 200 మిల్లీ గ్రాముల బంగారం, 574 గ్రాములు వెండి ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోకపోతే ప్రతి స్థలం కబ్జామయం

**- "సాక్షాత్తు రిటైర్డ్ పోలీస్ అధికారే కబ్జాకు పాల్పడితే సామాన్యుడి పరిస్థితి ఏంటి".. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో బాధితులు ఆవేదన**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుచానూరు హైవే అర్బన్ హాట్ ఎదురుగా ఉన్న.. పీఎస్ 4 ప్రక్కన ఉన్న తమ 72 సెంట్లు భూమిలో 21 సెంటు ను.. డిఎస్పి భాస్కర్ నాయుడు వారి అనుచర గణం 2012లో నకిలీ పత్రాలు సృష్టించి.. కబ్జాకు పాల్పడ్డారని.. దీనిపై తాము చట్ట, న్యాయపరంగా పోరాడుతున్నామని.. అయినా తమకు న్యాయం జరగలేదని .. ఈమధ్య కబ్జా జరిగిన స్థలంలో వైన్ షాపు ఏర్పాటు చేశారని.. తిరుపతి ప్రెస్క్లబ్లో బాధితులు చిత్తూరు జిల్లా నగిరి, ఏకాంబర కుప్పం కు చెందిన ఎన్ పి. జీవానందన్ వారి



కుటుంబ సభ్యులు ఆరోపించారు. వీరు మాట్లాడుతూ.. తన తండ్రి 1986లో తిరుపతి, తిరుచానూరు లెక్క దాకాలా సర్వేనెంబర్ 255 /1 బి 1 పూరా విస్తీర్ణం తమ 72 సెంట్లు భూమి తరతరాలుగా మా పూర్వీకులు మా తండ్రి ఎన్ జి పాండురంగన్ నుంచి తమకు సంక్రమించిందని గత నాలుగు దశాబ్దాలకు సంబంధించిన భూమి పత్రాలను మీడియా ముందు చూపించారు. కె వి బి పురం మండలం కు చెందిన డి.ఎస్.పి భాస్కర్ నాయుడు తిరుపతిలో విధులు నిర్వహించి చివరిగా కె. వి బి పురం లోనే రిటైర్డ్ అయ్యారని తెలియజేశారు. ఈ భాస్కర్ నాయుడుకి తమ భూమి చుట్టూ ఉన్న 48 ఎకరాలకు సంబంధించిన ఎమ్మార్వో అడంగల్ నందు ఒక సెంటు స్థలం కూడా లేదని ఇతనికి సంబంధంలేని స్థలాన్ని దురాశతో దోచుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూమిపై ఎలాంటి వివాదం లేదని తమ భూమి పక్కనున్న ప్రభుత్వ భూమిలో రాజకీయ గొడవలు ఉన్నాయన్నారు. తమది రిజిస్టర్ కాబడిన ప్రైవేటు ల్యాండ్ అని గత చరిత్రను తెలియజేశారు. తాము పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినా తనకు న్యాయం జరగక పోగా..స్థానిక ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ లో తనపైనే ఎఫ్ఐఆర్ కట్టారని... ఇది ఫోన్ ద్వారా పోలీస్ స్టేషన్ నుండి తమకు తెలియజేశారని స్పష్టం చేశారు. దీనిపై ప్రభుత్వ అధికారులు విచారణ జరిపి పూర్తి వివరాలను తెలుసుకొని, తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## శ్రీకాళహస్తి ఆర్డీఓ కార్యాలయం వద్ద వామపక్షాల ధర్నా

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఆర్డీఓ కార్యాలయం వద్ద ఇసుక మాఫియా ఆగడాలు అరికట్టాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఇసుక ట్రాక్టర్ ఢీకొని మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని. ఇసుక అక్రమ రవాణాన్ని అరికట్టి పేదలకు ఉచితంగా ఇసుక లభించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఇసుక మాఫియా అక్రమాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని. ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక పథకం అమలు కావడంలేదని నిరసిస్తూ శ్రీకాళహస్తి ఆర్డీఓ కార్యాలయం ఎదుట వామపక్ష పార్టీలు ఆందోళన చేపట్టాయి. వామపక్ష పార్టీ నాయకులు నిరసన ధర్నా నిర్వహించి ఇసుక అక్రమాలు అరికట్టాలి పేదలకు ఉచిత ఇసుక పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం అందించి ఇసుక అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పుల్లయ్య. సి ఐ టు యు నాయకులు మనీ మాట్లాడుతూ



నియోజకవర్గంలో ఇసుక అక్రమ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విజృంభిస్తుందని ఇటీవలే ఇసుక అక్రమ ట్రాక్టర్ ఢీకొని పేద రైతు మృతి చెందాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పేదకు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం మంజూరు చేయాలని ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామ పక్ష పార్టీల నాయకులు గురవయ్య, గంధం మనీ. జాకీర్. గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై జరిగే క్యాంపెయిన్ జయప్రదం చేయండి

**పలమనేరు, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా 14వ మహాసభలు చిత్తూరు నగరంలో భారీ స్థాయిలో విజయవంతమయ్యాయని సోమవారం పలమనేరులో విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శిగంగరాజు మాట్లాడుతూ ఈ మహాసభల్లో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. రెండవ సారి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సిపిఎం జిల్లా కార్యదర్శి గంగరాజు మహాసభల్లో గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సమీక్ష చేసి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయం చేయడం జరిగింది. జిల్లాలో ప్రధానంగా రైతులు సమస్యల పైన కార్మికుల సమస్యల పైన మహిళలు దళితులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా అనేక రకాల పోరాటాలు నిర్ణయించడం జరిగింది. పలమనేరు ప్రాంతంలో కూడా దళితులపై దాడులు భూకబ్జాలు జరిగినప్పుడు పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన రెవెన్యూ సమస్యలు కోసం గ్రామ సర్వే వాటిని సమగ్రంగా నిర్వహించాలని మహాసభ డిమాండ్ చేసింద న్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న బారాలకు వ్యతిరేకంగా రైతాంగ వ్యతిరేక



కార్యక్రమాల పై నవంబర్ 8 నుండి 15 వరకు ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు జిల్లాలో విస్తృతంగా క్యాంపియన్ చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అధికార యంత్రాంగం పేదల భూములకు సరైన రికార్డులు ఇచ్చి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా,ఓబులురాజు, భువనేశ్వరి పాల్గొన్నారు. మహాసభల్లో నూతన కమిటీ ఎన్నిక జిల్లా కార్యదర్శిగా గంగరాజు, జిల్లా కమిటీ సభ్యులకు కె.సురేంద్రన్, ఓబుల్ రాజు,గిరిధర్ గుప్తా, షకీలా ,భువనేశ్వరిలు ఎన్నికయ్యారు.

## దేశ జవానుకే రక్షణ లేదు- ఇక సామాన్యుడి పరిస్థితి ఏమిటి?

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** జిల్లాలో నాల్గవ పుణ్యక్షేత్రంగా విరజిల్లుతున్న బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు ఆదివారం తలకాయల వేలం పాట వద్ద జరిగిన ఘర్షణ లో గాలివీడుకు చెందిన సురేష్ రెడ్డి,అతని అనుచరులకు గాయాలయ్యాయి. సురేష్ రెడ్డిగత 15 సంవత్సరాలుగా దేశ సరిహద్దులలో జవాన్‌గా పనిచేస్తున్నారు. తన మొక్కు తీర్చుకోవడానికి వచ్చిన జవాన్, అతని బంధువుల పై విచక్షణారహితంగా బలిపీఠం వద్ద దాడిచేయడం చాలా సిగ్గుచేటు, దీనిని ప్రతి భారతీయుడు విమర్శించాల్సిన అవసరం ఉంది.ఈ విషయం తెలిసిన వెంటనే దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి సత్వరమే స్పందించి,ఈ ఘర్షణ లో గాయపడిన సురేష్ రెడ్డి లతో మాట్లాడి,



విషయాన్ని సద్దుమణిగించారు. అలాగే బాదితులకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం యాభైవేలు డబ్బులు కూడా ఇప్పించడం జరిగింది.సంతోషమే ఐతే ఈ విధముగా యాత్రికులు,భక్తుల పైన దాడులు చేయడం,అధికంగా వసూలు చేయడం ఏంటని భారతీయ జనతా పార్టి నాయకులు,జనసేన నాయకులు విమర్శించడం జరిగింది.ఈ విషయం పై వెంటనే ఆలయ కార్యనిర్వాహణాధికారి టెండర్ రద్దు చేసి,ఇటువంటి చర్యలు పునరావృత్తం కాకుండా చూసుకోవాలని భారతీయ జనతా పార్టి చౌడేపల్లి మండల అధ్యక్షుడు కడియాల మనోహర్, ఐటి సెల్ కన్వీనర్ గంధోడి ప్రవీణ్, నీలం రెడ్డి, రెడ్డెప్ప, శేఖర్, జనసేన నాయకులు గంధోడి చరణ్ రాయల్, రాఖీ,నరేష్ తదితరులు అన్నారు.

## విద్యార్థులతో ఎట్టి చాకిరి చేయిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలోని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులతో గుడ్డు చాకిరి చేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ హాస్టల్లో సమస్యలు రోజురోజుకి తీవ్రమవుతున్నాయిని ఆరోపించారు. నాయుడుపేట బీసీ హాస్టల్లో ఏబి సిడబ్ల్యూఓ, వార్డెన్, వంటామనిషి కుమ్మక్కయి నిధులు పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించకుండ వారి చేత చెత్త నూకించడం ప్రదర్శిస్తున్నారన్నారు. మరుగుదొడ్లు కడిగించడం, నీళ్ల బిందెలు మోపించడంలాంటి పనులు చేస్తున్నారు. హాస్టల్ సర్వేకి వెళ్లి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి పిల్లలందరూ విస్తూపోయే నిజాలు చెప్పారు. పిల్లలను వేదిస్తున్న వార్డెన్, సిబ్బందిపైన తీవ్రమైన చర్యలు తీస్కొని వారికీ పౌష్టిక ఆహరం అందేలా చూడాలని కలెక్టర్ ఆఫీస్ సంక్షేమ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్, ఆఫీస్ బేరర్స్ అశోక్, వినోద్,తేజ నరేంద్ర, వీరేష్ లు పాల్గొన్నారు.

## పోలీసుల రక్తదాన శిబిరం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పోలీసులు సోమవారం పోలీస్ అమరవీరులు సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి పట్టణం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీసులు పలువురు యువత ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అమరులైన పోలీసులు సేవలు చిరస్మరణీయమని డీఎస్పీ నర్సింహమూర్తి అన్నారు. శ్రీకాళహస్తి ఎంజిఎం హాస్పిటల్ సహకారంతో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి రకదాని శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. శ్రీకాళహస్తి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు. సిబ్బంది రక్తదానం చేశారు వారితో పాటు పలువురు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని తిరుపతి ఎస్ వి బ్లడ్ సంస్థ ఆధ్వర్యంలో ఎంజీఎం హాస్పిటల్ సహకారంతో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి డి.ఎస్.పి నరసింహమూర్తి మాట్లాడుతూ అమరులైన పోలీసులు సేవలు ఎనలేనివి అని వారి ఆత్మ శాంతిస్తూ వారి సేవకులు గుర్తు చేసుకోవడం సమాజ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు గోపి, తిమ్మప్ప, వెంకటేశ్వర్లు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధికి తెలుగుదేశం పార్టీలో చేరండి

**– తెలుగుదేశం నేత వాకిచర్ల గుర్రపు చెట్టి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం నెహ్రూ వీధిలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ టెస్ట్ బోర్డ్ నెంబర్ వాకిచర్ల గుర్రపు చెట్టి మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘ సభ్యులు తెలుగుదేశం పార్టీలో నమోదు కార్యక్రమం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టెస్ట్ బోర్డ్ నెంబర్ కాసరం రమేష్. మాజీ అవార్డు కౌన్సిలర్ మునికృష్ణ. వెంకటేశ్వర్లులు పాటు ప్రజలు నుంచి మంచి స్పందన ఉందని తెలుగుదేశం పార్టీ ప్రజలకు మంచి సేవలు అందిస్తుందని వాకిచర్ల గుర్రప్ప శెట్టి కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు మంచి భరోసా ఇస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యత కార్యక్రమంలో నాయకులు విస్తృతంగా పాల్గొని నెంబర్ షిప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఢిల్లీ బాబు. 12వ వార్డు ఇన్చార్జి వివేక్ గౌడ. రాకేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పలమనేరు ఆర్డిఓను కలసిన బిజెపి పట్టణ అధ్యక్షులు అబ్బూరి



**పలమనేరు, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో పి. భవాని ను పలమనేరు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అబ్బూరి తాతయ్య నాయుడు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ మేరకు ప్రధానమంత్రినరేంద్ర మోడీ, శ్రీ రామ భద్రాచార్య ల ఫోటోలను ఆర్డీవోకు అందజేశారు. పట్టణ పరిధిలోని గాంధీ నగర్ లో ఉన్న హిందువుల స్మశాన వాటిక అన్యాక్రాంతం అవుతుందని గతంలో కూడా ఆర్డీవోలకు వినతిపత్రాన్ని అందజేశామన్నారు. కావున స్మశాన వాటిక అన్యాక్రాంతం కాకుండా ఉండాలని ప్రధాన ఉద్దేశంతో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి వద్దకు వెళ్లి ఆమె సంతకం చేసి వినతి పత్రాన్ని గతంలో ఆర్డీవోకు అందజేశానన్నారు. ప్రస్తుతం నూతనంగా ఆర్డీవో భవాని రావడంతో ఆర్డీవో కార్యాలయంలో కలసి స్మశాన వాటిక అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నారని అబ్బూరి తాతయ్య నాయుడు తెలిపారు.

## బిసిఎం పాఠశాల క్రీడా ఆణిముత్యాలను అభినందించిన జేసీ

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకుని, రాణించాలని తెలుపుతూ బిసిఎం పాఠశాల క్రీడా ఆణిముత్యాలను జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అభినందించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు మంగళం స్థానిక బాలచంద్ర మెమోరియల్ హై స్కూల్ క్రీడాకారులు మర్యాద పూర్వకంగా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ని కలిశారు. జంప్ రోప్ పోటీల్లో అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఇలాగే క్రీడల్లో ముందుకు సాగాలని మరెన్నో విజయాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లా, రాష్ట్రం, దేశానికి మంచి గౌరవాన్ని ప్రతిష్టతను తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎన్సీసి దేవేంద్ర రెడ్డి, పిడి డిఆర్డిఏ శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## షర్మిలారెడ్డిని విమర్శించేముందు.. ఒక్కసారి వైయస్సార్‌ను గుర్తు చేసుకోండి

**-భూమనకు కాంగ్రెస్ నేతల సూచన**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్.షర్మిల రెడ్డిని విమర్శించేముందు మాట తప్పని,మడమ తిప్పని మహానేత దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని గుర్తు చేసుకోవాలని తిరుపతి మాజీ ఎమ్మెల్యే,మాజీ టిటిడి బోర్డు చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కి కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గౌడ పేరు చిట్టిబాబు సూచించారు.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ..30 ఏళ్ల క్రితం బజాజ్ చేతక్ స్కూటర్ పై వెళ్లే నీవు.. నేడు వేల కోట్లకు అధిపతి ఎలా అయ్యావో ఆత్మ పరిశీలన చేసుకోమని హితవు పలికారు.రెండుసార్లు తిరుపతి శాసనసభ్యుడిగా,రెండుసార్లు టిటిడి పాలకమండలి చైర్మన్గా అవకాశం దక్కింది అంటే..అది రాజశేఖర్ రెడ్డి కుటుంబం నీపై చూపించిన అభిమానం మాత్రమే అని గుర్తుంచుకో అన్నారు.అలాంటి వైయస్సార్ బిడ్డ షర్మిల రెడ్డి పై అవాకులు చవాకులు పేలడం సరైన విధానం కాదన్నారు.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో కలిసి షర్మిల తన అన్న జగన్ పై కుట్రలు పన్నుతోందని చెప్పడం దుర్మార్గమన్నారు.మాటకు ముందు నా ఎస్సీ,నా ఎస్టి,నా బిసి అని చెప్పుకునే నీవు..తిరుపతి జిల్లా అధ్యక్ష పదవి నీదే,చిత్తూరు జిల్లా అధ్యక్షుడు నువ్వే,అధికార ప్రతినిధి నువ్వే.ఈ పదవికి ఎస్సీలలో అసలు ఎవరూ లేరా అని భూమనను ప్రశ్నించారు.వైయస్ కుటుంబంతో ఈ క్షణం వరకు అంటకాగిన నీవు షర్మిలపై అసంబద్ధ వ్యాఖ్యలు చేయడం తాము తీవ్రంగా ఖండిస్తున్నామని,తక్షణం నీవు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని భూమనను హెచ్చరించారు.అనంతరం



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ..ఆస్తి విషయంగా కన్నతల్లిపై కోర్టులో కేసు వేసిన కొడుకు ఎవరన్నా ఉన్నారంటే..ఈ దేశవ్యాప్తంగా ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఛీత్కరించారు. భవిష్యత్తులో కన్నతల్లి పై కోర్టులో కేసు వేసిన వ్యక్తి ఎవరని గూగుల్లో పరిశీలిస్తే జగన్ పేరే వస్తుందని ఎద్దేవా చేశారు. గతంలో జగన్ 16 నెలలు జైలు శిక్ష అనుభవించిన సమయంలో తల్లి విజయమ్మ,చెల్లెలు షర్మిల పార్టీ కోసం ఏ రకంగా కష్టపడ్డారో,అదేవిధంగా షర్మిల 3200 కిలోమీటర్లు పాదయాత్ర చేసి కష్టకాలంలో ఉన్న పార్టీని ఏ విధంగా నిలబెట్టారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. అలాంటి సొంత చెల్లెలిపై వైసీపీ పేటీఎం కుక్కలు సామాజిక మాధ్యమాల్లో నీచంగా పోస్టులు పెడుతుంటే..కనీసం అలాంటి వారిపై చర్యలు కూడా తీసుకోకపోవడం జగన్ నైజానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలపై కువిమర్శలు చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు మురళీకృష్ణ, శివశంకర్, లోకేష్ రెడ్డి, కలిందర్, గోపి,బాలాజీ, నరేంద్రబాబు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వన్ నేషన్, వన్ స్టూడెంట్ ఐడీ

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా విద్యారంగంలో సేవల్ని ఏకీకృతం చేసే లక్ష్యంతో కేంద్రం జాతీయ విద్యావిధానంలో భాగంగా ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్)ను ప్రారంభించింది మండల అభివృద్ధి అధికారి నీలకంఠేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్లకు, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ దేశంలోని మారు మూల ప్రాంతాల్లో ఉన్న విద్యార్ధులకు సైతం పట్టణాలు, నగరాల్లో ఉన్న వారితో సమానంగా అవకాశాలు లభించేలా ఈ కొత్త వ్యవస్థ పనిచేయబోతోంది. దీంతో ఒకే దేశం-ఒకే స్టూడెంట్ ఐడీని అందుబాటులోకి రానుంది. దేశవ్యాప్తంగా మారుమూల గ్రామాల్లో ఉన్న ఉమ్మడి సేవా కేంద్రాలను (సీఎస్‌సీ) వాడుకుంటూ ఈ ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్)ను ఏర్పాటు చేశారు. జాతీయ విద్యా విధానంలో భాగమైన అపార్ అన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ నాయుడు మాట్లాడుతూ'వన్ నేషన్, వన్ స్టూడెంట్ ఐడీ' అనే ఏకీకృత విద్యార్థి గుర్తింపు వ్యవస్థను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా ఉపాధ్యాయులు సిఆర్పిలు విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పించి తప్పనిసరిగా ప్రతి విద్యార్థికి అపార్ ఐడిని రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెల్ఫేర్ అసిస్టెంట్ , డిజిటల్ అసిస్టెంట్, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి

## మెడిసిన్ తయారీ కంపెనీలో నగదు అపహరణ

**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గ్రద్ద గుంట గ్రామపంచాయతీ సమీపములో జైన్ టెంపుల్ ఎదురుగా ఉన్న హాస్టల్ లేబరేటరీస్ మెడిసిన్ తయారీ కంపెనీ నందు గుర్తు తెలియని దుండగులు ఆదివారం రాత్రి కంపెనీ ఆఫీసు లోపలికి వెళ్లి తాళాలు పగలగొట్టి అందులో ఉన్న రూ 5 లక్షల 74 వేల రూపాయలను దొంగిలించుకుని వెళ్లినట్లు కంపెనీ మేనేజర్ ఎస్ కే కాలేషా తడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల మేరకు మెడిసిన్ తయారీ కంపెనీలు అడ్మిన్ మేనేజర్ గా పనిచేస్తున్న ఎస్ కె కాలేషా గత 20 సంవత్సరాలు నుండి పనిచేస్తున్నట్టు కంపెనీ మెయింటినెన్స్ లో భాగంగా అవసరమైనప్పుడు సదరు కంపెనీ ఎండి ద్వారా చెక్కు తీసుకొని సూళ్లూరుపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు డబ్బులు డ్రా చేసుకొని వాడుకుంటూ ఉన్నట్లు ఆ క్రమంలో 17.10.2024న కంపెనీ ఎండి 6 లక్షల రూపాయలు చెక్కును ఇచ్చి డ్రా చేసుకొని కంపెనీ కార్మికులకు దీపావళి గిఫ్ట్ లు మరియు వారం పేమెంట్ వాడుకోమని చెప్పగా కంపెనీ మేనేజర్ ఎస్.కె కాలేశషా ఆ డబ్బును డ్రా చేసుకొని ఆఫీస్ కేబుల్ డ్రాలో 5 లక్షలు పెట్టి మిగిలిన లక్ష రూపాయలను ఆఫీస్ క్యాషియర్ కి ఇవ్వగా క్యాషియర్ కంపెనీ మెయింటినెన్స్ కి వాడుకొని మిగిలిన 74 వేల రూపాయలను క్యాషియర్ టేబుల్ డ్రా లో పెట్టి లాక్ చేసినట్లు అంతట 26.10. 2024న సాయంత్రం ఐదున్నర గంటలకు చూసుకుని ఆఫీస్ లాక్ చేసి మరల 28.10. 24న ఉదయం 10 గంటలకు ఆఫీసుకు వచ్చి చూడగా ఆఫీస్ డోర్ లాక్ కట్ చేసి అందులో ఉన్న ఐదు లక్షలు, క్యాషియర్ టేబుల్ డ్రా లో ఉన్న 74 వేల రూపాయలను ఎవరో గుర్తు తెలియని దుండగులు దొంగిలించుకుని పోయినట్లు కంపెనీ మేనేజర్ ఫిర్యాదు చేశారని దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే కొండప్ప నాయుడు తెలిపారు.

## మంత్రి పర్యటన సందర్బంగా అధికారులతో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నేడు ఉదయం 11 గం.లకు కలెక్టరేట్ కార్యాలయం నందు జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం సాయంత్రం జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ తో కలిసి సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రగతి నివేదికలు సంక్షిప్తంగా పూర్తి సమాచారం ఉండాలని, జిల్లా అధికారులు అందరూ తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధికి రూ.50 లక్షల విరాళం

## - డీడీని ముఖ్యమంత్రికి అందజేసిన రాష్ట్రీయ సేవా సమితి “రాస్”

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వరద విపత్తు బాధితుల పునరావాసం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా రూ.50 లక్షల రూపాయలు డీడీని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి అమరావతిలో రాస్ తిరుపతి ప్రధాన కార్యదర్శి డా.ఎస్.వెంకటరత్నం సంయుక్త కార్యదర్శి ఎం. మమత, సూపరింటెండెంట్ వి.నాగరాజు అందజేయడం జరిగింది. ప్రధాన కార్యదర్శి డా. ఎస్.వెంకటరత్నం మాట్లాడుతూ ఈ సామాజిక ప్రయోజనం కోసం తమ వంతు సహకారం అందించడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అసంఖ్యాక లబ్దిదారులకు, ముఖ్యంగా సంస్థ యొక్క మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు, రైతు లబ్దిదారులకు, మా తిరుపతి ఐసిడీఎస్ ప్రాజెక్ట్ యొక్క అంగన్వాడీ కార్యకర్తలు , సహాయకులకు, సంస్థ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విపత్తును అధిగమించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి అనుబంధంగా రాష్ట్రీయ సేవా సమితి చేస్తున్న చొరవ పట్ల గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రాస్ సంస్థ యొక్క కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున, తన వ్యక్తిగత తరపున సహకారం అందిస్తానని గౌరవ ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.





## మంత్రి అనగానిని
# మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సోమవారం మర్యాదపూర్వకంగా కలసి సాదర ఆహ్వానం పలికారు. తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతికి చేరుకున్న జిల్లా ఇంచార్జి మంత్రి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని గ్రాండ్ రిడ్జ్ హోటల్ వద్ద పులివర్తి నాని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం చేతికి అందించి ఘన స్వాగతం పలికారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి సహకరిస్తానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి మంత్రి మాట ఇచ్చారు. ఎన్ డి ఏ కూటమి నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 211 అర్జీలు



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను నిర్దేశించిన సమయం లోపు పరిష్కారం చూపాలని, అలసత్వం వహించరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ శు భం భన్సల్ అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డి ఆర్. ఓ పెంచల కిషోర్ డిప్యూటీ కలెక్టర్ దేవేంద్ర రెడ్డి, డి.పి. ఓ సుశీల దేవి, డి.ఆర్.డి.ఏ పి.డి శోభన బాబు, డ్వామా పి.డి శ్రీనివాసులు తో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు:** రెవెన్యూ శాఖ - 143 సర్వే, ల్యాండ్ రికార్డ్స్ - 7, పంచాయతీరాజ్ 19, పోలీస్ శాఖ -5, సెర్ఫ్ -7, స్కూల్ ఎడ్యుకేషన్ - 6, సివిల్ సప్లైస్ - 2, పశు సంవర్ధఖ శాఖ -1, ఐ.సి.డి.ఎస్ - 1, కో - ఆపరేషన్ అండ్ కో ఆపరేటివ్ సొసైటీస్ - 1, వైద్య ఆరోగ్య శాఖ - 5, ఎన్.హెచ్.ఏ.ఐ - 2, వ్యవసాయ శాఖ - 1, సమగ్ర శిక్ష - 02, అటవీ శాఖ - 1, మున్సిపల్ డిపార్ట్మెంట్ - 1, ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ -1, ఎస్.పి.డి.సి.ఎల్ -02, డ్వామా -3, ఇరిగేషన్ - 1 వెరసి మొత్తం 211 వినతులు రావడం జరిగిందని అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా నాణ్యతగా, అర్థవంతంగా పరిష్కరించాలని గ్రీవెన్స్ కు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు.

# కాలువల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించండి : కమిషనర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలోని మురుగునీటి కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరంలో పారిశుద్ధ్య పనులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పన్నుల వసూళ్లు, అభివృద్ధి పనులు తదితర అంశాలపై నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సోమవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అన్ని వినతులను పరిష్కరించాలన్నారు. నగరపాలక సంస్థకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని పన్నులను వసూలు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్నట్లు ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి చెత్త వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ పక్కగా చేపట్టాలని అన్నారు. నగరంలో ఎక్కడైనా చెత్త కనిపిస్తే ఆయా ప్రాంతాల్లోని అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని ప్రాంతాల్లో ప్రజలకు త్రాగునీరు నిర్ణీత సమయంలో సరఫరా చేయాలని అన్నారు. అలాగే డ్రెయినేజీ కాలువల్లో ఎప్పటికప్పుడు మట్టి, చెత్త తొలగించే పనులు చేపట్టాలని అన్నారు. సిసి రోడ్లు నిర్మాణం, డ్రెయినేజీ కాలువల మరమ్మత్తులు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో వీధికుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని వెటర్నరీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్స్ సేతు మాధవ్, రవి, డిసిపి మహాపతి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డిఈలు, ఏసిపిలు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ విద్యార్థుల ప్రతిభ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** డాక్టర్. అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్, తిరుపతి విద్యార్థుల బృందం, ప్రొఫెసర్ రేష్మి ఆధ్వర్యంలో, జ్ఞాని, కౌశిక్, యశ్వంత్ తో కూడిన టీం, బరేలీ, ఉత్తర్ ప్రదేశ్‌లోని క్లాసిక్ కాలేజ్ ఆఫ్ లా వారు 26, 27 అక్టోబర్ 2024 లో నిర్వహించిన రమేష్ కుమార్ మెహ్రోత్ర “రమ్మీ” మెమోరియల్ ఇంటర్నేషనల్ మూట్ కోర్ట్ కాంపిటీషన్లో పాల్గొని, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. దాదాపు 30 అంతర్జాతీయ, జాతీయ జట్లు పోటీపడిన ఈ పోటీలో తిరుపతికి చెందిన అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ టీం సుదీర్ఘ పరిశోధన, చురుకైన న్యాయవాదనతో సెమీ ఫైనల్ దాకా చేరుకుని, బెస్ట్ మెమోరియల్ బహుమతిని న్యాయవాదులుగా వచ్చిన ప్రొఫెసర్ డాక్టర్ మనీష్ సింగ్, వైస్ ఛాన్సలర్, ఆర్ఎంఎల్ నేషనల్ లా యూనివర్సిటీ, ప్రొఫెసర్ డాక్టర్ అమిత్ సింగ్, హెడ్, డిపార్ట్మెంట్ ఆఫ్‌లా, ఎన్‌జిపిఆర్ యూనివర్సిటీ, ప్రొఫెసర్ డాక్టర్ అసాద్ మాలిక్, జామియా మిలియ ఇస్లామీయ కళాశాల, ఢిల్లీ, ప్రొఫెసర్ డాక్టర్ జెపి యాదవ్, డైరెక్టర్, డిపార్ట్మెంట్ ఆఫ్‌లా, అమిటి యూనివర్సిటీ, మనేశ్వర్, క్లాసిక్ కాలేజీ ఆఫ్‌లా సెక్రటరీ, శశిరీష్ కుమార్ మెహ్రూత్రచే పొందబడింది. డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ చైర్మన్, డాక్టర్. ఆర్. తిప్పా రెడ్డి, తన న్యాయ కళాశాల విద్యార్థులను ఇంటర్నేషనల్ మూట్ కోర్టు కాంపిటీషన్స్ లో, అంతర్జాతీయ స్థాయిలో బెస్ట్ మెమోరియల్ పోటీలో మొదటి బహుమతి పొందటం ఎంతో గర్వకారణం అని, విద్యార్థుల కనబరిచిన ప్రతిభకు చిహ్నం అని ఇకముందు కూడా జరగబోయే జాతీయ, ఇంటర్నేషనల్ మూట్ కోర్టు కాంపిటీషన్స్‌లో పాల్గొని ప్రథమ బహుమతి సాధించటం కోసం కృషి చేస్తున్నామని తెలియజేశారు.




# మంత్రి అనగానికు ఘన స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి సమావేశం, తిరుమల పర్యటన నిమిత్తం సోమవారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రెవెన్యూ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ కు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116